# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం 07.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)





# గ్రామ సభలు నామమాత్రమేనా?



16

గ్రామ స్వరాజ్యంలో అందరూ భాగస్వామ్యం కావాలి. మాటల తో,రాతలతో గ్రామ స్వరాజ్యం సఫ లం కాదు.అందుకు పాలకు లైనఎమ్మెల్యేల,ఎంపీల,ఎమ్మెల్సీలు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వా ములు కావాలి.ఈ ప్రతిపాదన కొందరికి నవ్వు తెప్పించవచ్చు. ఇదేందయ్యా ప్రతి పక్ష నాయకుడే అసెంబ్లీ చర్చలకు పోకుండా రూ. 57,84,124 ల జీతం తీసుకుం టుండగా ఎమ్మెల్యేలను గ్రామ సభ లకు రమ్మంటున్నారని ప్రశ్నలు ఉత్పన్నం కావడం సహజం.కానీ అది నిజం కాదు.



15

## పారదర్శకంగా హిల్ట్ పాలసీ

పారిశ్రామిక ప్రగతికన్నా.. ప్రజల ప్రాణాలే ముఖ్యం

సుప్రీంకోర్టు తీర్పు

ప్రాతిపదికన హిల్ట్

హిల్ట్‌పాలసీలో రాజకీయాలు పక్కన పెట్టాలి

ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించ వద్దా?

ఇప్పటికైనా మేల్కోకపోతే.. హైదరాబాద్‌కు ఢిల్లీ పరిస్థితి

మంత్రి శ్రీధర్ బాబు

## కేసీఆర్ చెప్పు ధూళికి సరితూగడు రేవంత్‌రెడ్డి..

సీఎంపై కేటీఆర్ ఫైర్



15

## సోనియాగాంధీకి అస్వస్థత

**ఢిల్లీ కాలుష్య ప్రభావమే కారణమన్న వైద్యులు**

**న్యూఢిల్లీ, జనవరి 6:** కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తడంతో సోమవారం రాత్రి ఢిల్లీలోని గంగారామ్ ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, చికిత్సకు స్పందిస్తున్నారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. 79ఏళ్ల సోనియాకు దీర్ఘకాలిక దగ్గు సమస్య ఉండడంతో పాటు ఢిల్లీలో ఉన్న వాయు కాలుష్య పరిస్థితుల నేపథ్యంలో తరచూ వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఇప్పుడు చలి తీవ్రత కూడా తోడవడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఒక్కసారిగా తిరగబెట్టాయని వైద్యులు తెలిపారు.



ప్రస్తుతం ఆమె ఛాతీ వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఉన్నారని, ఆందోళన అవసరంలేదని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

## కరూర్ తొక్కిసలాట కేసు..

**టీవీకే చీఫ్ విజయ్‌కి సీబీఐ సమన్లు**

కరూర్ తొక్కిసలాట కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులో నిందితుడిగా ఉన్న తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్‌కి సీబీఐ సమన్లు జారీచేసింది. ఈ నెల 12న తమ ముందు విచారణకు హాజరు కావాలని నోటీసులలో ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలోని సీబీఐ హెడ్ క్వార్టర్స్‌లో విజయ్‌ని విచారించనున్నట్లు తెలిపింది.కాగా గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళ నాడులోని కరూర్ పట్టణంలో విజయ్ ప్రచార ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 110 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ ఘటనకు కారణం ఏమిటి..? బాధ్యులు ఎవరు అనే విషయాన్ని సీబీఐ నిర్ధారించాలని తన ఆదేశాల్లో పేర్కొన్నది.అదేవిధంగా సీబీఐ దర్యాప్తును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల కమిటీని కూడా నియమించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలో ఈ కమిటీని వేసింది. ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరిగేలా చూడాలని టీవీకే పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో.. సుప్రీంకోర్టు సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడంతో పాటు, ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది.



## కనుమ రోజు సెలవు

**సంక్రాంతి సెలవులపై క్లారిటీ..**

**హైదరాబాద్, జనవరి6 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి సంబంధించి సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది.జనవరి 16 వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసు కుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబ రాలు జరుపుకోవడం ఆనవా యితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠ శాలలు తిరిగి ప్రారంభమ వుతాయని స్పష్టం చేసింది.



# అన్నదానం,సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్‌కు ఘన సన్మానం

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి

వాస్తవం: వేములవాడ



వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపించి అన్నదానం, సామాజిక సేవలను నిర్విరామంగా కొనసాగిస్తుండగా గుర్తించిన వివిఎన్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ ను మంగళవారం కరీంనగర్, కొత్తపల్లి ఈ-టెక్నో స్కూల్లో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.ప్రాణాంతక మహమ్మారి కరోనా వైరస్ ప్రభావంలో విపత్కర పరిస్థితుల్లో సామాజిక స్పృహతో దాతల సహకారంతో ప్రారంభించిన అన్నదానం, సామాజికసేవలు నేటి వరకు నిర్విఘ్నంగా కొనసాగడం ప్రశంసనీయమని, ఆపత్తులో అవసరం ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడం, పలు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇలాంటి సేవా భావన మరింత విస్తరించాలని, భవిష్యత్తు లోనూ ట్రస్ట్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.అనంతరం డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ..తమ సేవలకు గుర్తింపు లభించడం సంతోషకరమని తెలిపారు. దాతల సహకారం స్వచ్ఛంద సేవకుల అంకిత భావంతోనే ట్రస్ట్ కార్యక్రమాలు విజయ వంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు లోనూ అన్నదానంతో పాటు అవసరమైనవారికి సహాయం అందిస్తూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిఎన్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పివి మాధవరాజు పాల్గొన్నారు.

## చెన్నూర్ మండలం కిష్టంపేట

# బిఆర్ఎస్ నాయకులు,దౌర్జన్యం

వాస్తవం : చెన్నూర్ ఆర్సి



సీనియర్ నాయకులు ఏశి.వాడ మీదుగా 11 కేజీ స్తంభాలు ఉండటం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉంది. ఇందిరమ్మ. ఇల్లు కట్టుకుందాం అంటే ఆ లెవన్ కేజీ వైర్లు అడ్డమొస్తున్నాయని. చెప్పి ఏఈకి కంప్లైంట్ చేశాం అడ్డుగా ఉన్న స్తంభాలను తొలగించాలని కంప్లైంట్ చేశాం స్తంభాలకు సంబంధించిన ఆఫీసర్లు కిష్టంపేటఎస్సీ వాడకు వచ్చిన ఆఫీసర్లను వెనక్కి పంపించారు టిఆర్ఎస్ ప్రభుత్వం వారు ఆ స్తంభాలు తీసేస్తే నె.మా ఇల్లు కట్టుకునే వేలు ఐతుంది. లేకపోతే వీలు కాదు. టిఆర్ఎస్ నాయకులు.లేదు వారం టూ వచ్చిన ఆఫీసర్లను బెదిరించి పంపించారు ఇదేందని అని.మేము అడుగుతే ఎవరు చెప్పుకుంటావో చెప్పుకో పో అని అన్నారు అయ్యా మంత్రి మీరు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు కట్టుకుందాం అంటే బిఆర్ఎస్ నాయకులు అడ్డుపడుతున్నారు. మీరే న్యాయం చేయండి.

# 44వ డివిజన్ ప్రజలకు సేవే లక్ష్యంగా సాగుతున్న పోయిల సతీష్

వాస్తవం : గోదావరిఖని

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ తనకు కుటుంబంలాంటిదని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని 44వ డివిజన్ స్వతంత్రఅభ్యర్థి పోయిల సతీష్ అన్నారు.మాటలకే పరిమితం కాకుండా చూపించే సేవే తన రాజకీయ పునాదని ఆయన పేర్కొన్నారు. డివిజన్‌లో తాగునీటి సమస్యలు,డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి,పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.అలాగే మహిళలు,యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు.డివిజన్‌లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు.వృద్ధులు గౌరవంగా జీవించాలి,మహిళలు భద్రంగా ఉండాలి, యువతకు సరైన మార్గదర్శనం ఉండాలి,పేద కుటుంబాలకు అండగా నిలవాలి అనే ఆలోచనతోనే ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 44వ డివిజన్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు పోయిలా సతీష్ తెలిపారు.పార్టీల గుర్తులకన్నా ప్రజల నమ్మకమే తన బలమని, ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధించి డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా పని చేస్తానని ఆయన మాటిచ్చారు.



## చెన్నూర్ నియోజకవర్గంలో మంత్రి

# ఇలాకాలో మారని అధికారుల తీరు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి


పత్తి రైతుల గోడు వినేవారే లేరు.మండలంలోని ఎల్లక్కపేటలో గల ఆదిశంకరాచారి పత్తిమిల్లులో అధికారులు అలసత్వం కారణంగా పత్తి అమ్ముకునేందుకు పడిగాపులు కాయల్సి వస్తుందని భీమారం మండలం మద్దికల్ గ్రామానికి చెందిన పలువురు రైతుల ఆవేదన మధ్యాహ్న సమయానికి మిల్లులోకి వచ్చినా అధికారులు మ్యాచెర్ చూడని కారణంగా పలు వాహనాలను నిలిపివేసినట్లు పేర్కొన్న రైతన్నలు.పిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదంటూ అధికారుల తీరుపై రైతుల అసహనం వ్యక్తం.మంత్రి ఇలాకాలో రైతులను పట్టించుకోని అధికారయంత్రాంగం.గత రెండేళ్లుగా రైతుల గోడు మంత్రి పట్టించుకోని కారణంగానే రైతులకు ఈ దుస్థితి నెలకొంటుందని రైతుల ఆరోపణలు చేస్తున్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.శ్రీధర్

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి పట్టణానికి చెందిన 40 సంవత్సరాల ఒక మహిళకు తీవ్రమైన కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా,సదరు మహిళకు స్కానింగ్ చేయగా గర్భ సంచి పక్కన ఉన్న అండాశయంలో పెద్ద గడ్డ ఉంది అని గుర్తించడం జరిగింది.వెంటనే వైద్యుల అన్ని రకాల పరీక్షలు చేసి సదరు పేషెంట్‌కి అత్యవసరమైన ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించారు.ఇట్టి సర్జరీలో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ అనసూయ, డాక్టర్ భవాని,ఓ టి సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి కావున ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోగలరని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.



## నిరుద్యోగులకు వెంటనే

# ఓసీపీ5లో ఉపాధి కల్పించాలి

ముస్యాల సర్పంచ్ సుంకరి మహేందర్



వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం సింగరేణి ప్రభావితమైన ముస్యాల గ్రామానికి దగ్గరలో ఉన్న పీసీ పటేల్ కంపెనీలో నిరుద్యోగులకు వెంటనే ఉపాధి కల్పించాలని పి.సి పటేల్ కంపెనీ యాజమాన్యంకు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఓసీపీ5 ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన ఎంతోమంది నిరుద్యోగులకు వెంటనే ఉపాధి కల్పించాలని ఆయనే డిమాండ్ చేశారు. వెంటనే పిసీ పటేల్ కంపెనీ యాజమాన్యం గౌరీ భాయ్, పెద్దపెల్లి రవిలు స్పందించి త్వరలోనే వారికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసినేని వినోద వార్డు సభ్యులు నీలం శ్రీనివాస్,గోసిక విజయ్,సుందిళ్ల శారద,దేగ సందీప్,గోశిక రాజనర్సు,సుందిల్ల కనకతార,గుమ్మడి మల్లయ్య,పాల్గొన్నారు.

# శాలివాహన యువజన కార్యవర్గం ఎన్నిక

యూత్ అధ్యక్షునిగా ఐలపురం హరీష్

వాస్తవం :ముస్తాబాద్

పట్టణ శాలివాహన యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్యవర్గం ఎన్నికున్నారు.యువజన సంఘం అధ్యక్షుడిగా ఐల పురం హరీష్,ఉపాధ్యక్షుడు ఎదునూరి సతీష్, క్యాషియర్ ఐలపురం సంతోష్,కోశాధికారి ఎదునూరి భానుచందర్, సలహాదారులు ఎదునూరి రాజశేఖర్, అశోక్, రైటర్ ఐలపురం సంజీవ్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులుమాట్లాడుతూ...యువజన సంఘం అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను యువజన సభ్యులు శాలువాతో సత్కారించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రైతు కూలీల యోగక్షేమాలను తెలుసుకున్న మనాలి ఠాకూర్

వాస్తవం : అంతర్గాం

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండలంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ విస్తృత ప ర్యటన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి సతీ మణి మనాలి ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలను సందర్శించి గ్రామంలోని రైతులు, రైతు కూలీ లు,వృద్ధులు,యువత,మహిళల ను కలుసుకొని వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే ఆయా గ్రామా ల్లో జ రుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నట్టయితే వాటిని వెంటనే మన శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనం తరం పెట్రోల్ బంకులో పనిచేస్తున్న మహిళ ల ను కలిసి మాట్లాడి ప్రతి మహిళా లు కూడా మిమ్మల్ని ఆధార్శంగా తీసుకోని మిగత వారు కూడా ముందుకు వెళ్లాలని మహిళ లకు చూసించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రామగుండం శాసనసభ్యులు ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ సానుకూలంగా స్పందించి మీ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపుతారని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ గద్దల ప్రమీల- రాజయ్య,గోలివాడ సర్పంచ్ చంద్రారెడ్డి, ఆకనపల్లి సర్పంచ్ గాదె స్రవంతి- సుధాకర్,కాంగ్రెస్ పార్టీ రెండు మండలాలకు కోఆర్డినేటర్ గాదె సుధాకర్,టి టి ఎస్ అంతర్గం ఉప సర్పంచ్ ఉష,అంతర్గం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఆశ శంకర్



వాస్తవం : అంతర్గం

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం విలేజ్ అంతర్గంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం విద్యుత్ శాఖ అసిస్టెంట్ అధికారి ఆశా శంకర్ మాట్లాడుతూ ఆదేశాల మేరకు ప్రతి ఊరిలో ని గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యల మీద, విద్యుత్ ద్వారా హాని కలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం వివరిస్తూ మీ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మాకు తెలియపరిచినట్లయితే తక్షణమే మీకు మీ సమస్యను పరిష్కారం చేస్తామని ప్రజలకు తెలపటం జరిగిందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారి ఆశా శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారవేణి జ్యోతి,విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఆశా శంకర్,సబ్ ఇంజనీర్, లైన్ ఇన్స్పెక్టర్,లైన్ మెన్లు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవని విగ్రహం

# భక్తుల పూజలు

వాస్తవం చెన్నూర్ ఆర్సి



వెలసిన 12 ఫీట్ల ఎత్తు ఉన్న పురాతన కాలభైరవ స్వామివిగ్రహానికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండగా విగ్రహం ఊగినట్లుగా భక్తులు గమనించి ఒక్కసారిగా ఆశ్చర్యం వ్యక్తం చేశారు.మంచిర్యాలకు చెందిన చండీ ఉపాసకుడు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఘటన చోటు చేసుకోవడంతో భక్తులు ఆశ్చర్య ఆందోళనకు గురయ్యారు..అర్చకులు గమనించి ప్రమాదం ఏమీ లేదని భక్తులు కాలభైరవ నామ స్మరణ చేయాలని సూచించారు.అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వేద పండితుడు కార్తీక్ శర్మ మాట్లాడుతూ..రాజారం కాలభైరవ స్వామికి చాలా ఏళ్ల తర్వాత పూజలు ప్రారంభమయ్యాయి. దీంతో దేవుడికి ప్రాణప్రతిష్ట జరిగి పునరుజ్జీవం ఆవహించిందని పేర్కొన్నారు.భైరవుడు రుద్ర రూపుడు. భక్తుల దర్శణం, పూజలతో పరవశించి స్వామివారు ఊగిపోయి భక్తులను ఆశీర్వదిస్తున్నా డు. ఇలా శివుడు తృప్తి పడుతున్నట్లు భావించొచ్చని తెలిపారు.నిత్యం ధూప, దీప, నైవేద్యాలు కొనసాగించాలని సూచించారు.

## పత్తి మిల్లుల యాజమాన్యాలపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

ఉ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్ డిమాండ్

వాస్తవం : కాటారం

కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో సిసిఐ అధికారులు, పత్తి మిల్లుల యాజమాన్యాలు కుమ్మక్కై రైతుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్ ఆరోపించారు. కమిషన్ల కోసం దళారులతో సిండికేట్గా మారి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషన్ ఇవ్వని రైతుల పత్తికి తేమ పేరుతో పాటు ఇతర కారణాలు చూపుతూ చెప్పకుండానే తరుగు తీస్తున్నారని, ఆ మొత్తాన్ని రైతులకు చెల్లించాల్సిన డబ్బుల్లో తగ్గించి ఇస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయి నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి సిసిఐ అధికారులు, పత్తి మిల్లుల యాజమాన్యాలపై సమగ్ర విచారణ జరిపి రైతులకు అన్యాయం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొట్టే సతీష్, నాయకులు అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ జాబితాలో అభ్యంతరాలపై తెలియజేయాలి

జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో విడుదల చేసిన ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 9వ తేదిన సాయంత్రం 05.00 గంటల లోగా తెలియజేయాలని చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఇటీవల విడుదల చేసిన ఓటర్ జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..... గత నెల డిసెంబర్ 30వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఓటర్ జాబితాను సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో డౌన్ లోడ్ చేసారని, దానిని గత నెల 31వ తేదీన వార్డుల వారీగా సిద్ధం చేశారని,ఈ నెల 1 న సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులపై జాబితా అందుబాటులో పెట్టామని వెల్లడించారు. రాజకీయ పార్టీలతో జిల్లాలోని రెండు మున్సిపల్ కార్యాలయాల్లో ఈ నెల 5 న మీటింగ్ పెట్టామని వివరించారు. సిరిసిల్లలో మొత్తం 39 వార్డులు ఉన్నాయని, 39,942 మంది పురుష ఓటర్లు, 42,011 మహిళా ఓటర్లు, 6 ఇతర ఓటర్లు ఉన్నారని, వేములవాడలో మొత్తం 28 వార్డులు 19,580 మంది పురుష ఓటర్లు, 21,279 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 18 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు.జిల్లాలో మొత్తం ఓటర్లు 1,22,836 మంది ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు.ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ల్లో ఈ నెల 9 న సాయంత్రం 05.00 గంటల లోగా తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాలను ఆయా మున్సిపల్ కమిషనర్ లు సీల్డ్ కవర్ లో ఈఆర్ఓలకు పంపించాలని ఆదేశించారు.ఈ నెల 10 న తుది ఓటర్ జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. పలు పార్టీల ప్రతినిధులు డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి ఓటర్ల తొలగింపు, వార్డులో సీరియల్ నంబర్ వారిగా ఓటర్ జాబితా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకువెళారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓలు వెంకటేశ్వర్లు,రాధా బాయి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సూర దేవరాజు,బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి,బిఆర్ఎస్ ప్రతినిధి జిందం చక్రపాణి,బిఎస్పీ ప్రతినిధి ఏ రమేష్,టీడీపీ ప్రతినిధి తీగల శేఖర్,కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, డీ టీ సీ పీ ఓ అన్సార్పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు

## కమిషనర్

వాస్తవం:రామగిరి

జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ డా..గోవర్ధన్ అన్నారు.మంగళవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, ఉద్యోగులతో ప్రయాస్ ఐదవ షెడ్యూల్ లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా కమిషనర్ ఎస్ సి డబ్బు ఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 241 పిపిఓ ఆర్డర్స్ ను రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ డా.గోవర్ధన్ మాట్లాడుతూ సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు.ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ క్లెయిమ్స్,రివైజ్డ్ పెన్షన్ తదితర అంశాలపై చర్చించారు,ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు.జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని



చెప్పారు.రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని,ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,డివై పియం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం,ఫైనాన్స్ అధికారి భరత్,సిఎంపిఎఫ్ సిబ్బంది కామేశ్వర రావు,లలిత,అనిత, మనోహర్,ప్రదీప్ రెడ్డి తో పాటు వివిధ గనుల సంక్షమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

వాస్తవం : సిరిసిల్ల

బాల వివాహ ముక్త్ భారత్‌లో భాగంగా మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ సాధికారికత కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షమ అధికారి పి లక్ష్మీరాజం హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బాలికల విద్యకు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు.బాలికల రక్షణ కోసం షీ టీంలు, యంగ్ ఇండియా స్కూల్స్, గృహజ్యోతి, ఉచిత విద్యుత్తు, ఉచిత సిలిండర్, ఉచిత బస్సు రవాణా సౌకర్యం, ఇందిరమ్మ ఇల్లు లాంటి అనేక పథకాలను మహిళల పేర్లమీద ఇస్తున్నారని వివరించారు. అలాగే బాలికలు చదువుకుని ఈ సమయంలో ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాలికలకు పలు రకాలైన చట్టాలు మహిళల కోసం ప్రత్యేకించబడిన చట్టాలు వాటి అమలు గురించి వివరించారు. అలాగే బాలికల కోసం ప్రభు



త్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను గురించి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి స్వల్పకాలిక లక్ష్యాలు, దీర్ఘకాలిక లక్ష్యాలుగా విభజించుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎన్ జివో సంస్థల ప్రతినిధులు,జెండర్ స్పెషలిస్ట్ దేవిక పాల్గొన్నారు.

# ప్రసవం పోసిన 108 సిబ్బంది: తల్లి బిడ్డ సురక్షితం

## 108 ఎమర్జెన్సీ టెక్నీషియన్ పడాల అభిరామ్

వాస్తవం : రామగిరి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండల్ లంకకేసారం గ్రామంలోని సాయి ఇటుక బట్టి లలో పనిచేసే బీహార్ మహిళా తొమ్మిది నెలల గర్భిణీ తో ఉండడం జరిగింది.నొప్పులు రావడంతో 108 కి సమాచారం అందజేయగా బసంత నగర్ 108 అంబులెన్స్ తక్షణమే సమాచారం అందుకొని లంక కేసారం గ్రామానికి చేరుకొని గర్భిణీ స్త్రీని పెద్దపెల్లి మాతా శిశు ఆసుపత్రికి తరలించే మార్గం మధ్యలో భరించలేనంత నొప్పులు రావడంతో 108 ఎమర్జెన్సీ టెక్నీషియన్ పడాల అభిరామ్ గర్భిణీ స్త్రీ పరిస్థితి చూసి అంబులెన్స్ పక్కన నిలిపి అక్కడి నార్మల్ డెలివరీ చేయడం జరిగింది ఆడబిడ్డ జన్మించింది బొడ్డ పేగు కత్తిరించి,పాపకు సంబంధించిన మందులు ఇచ్చి తల్లి బిడ్డల్ని సురక్షతంగా వైద్యం చేసుకుంటూ పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రికి తరలించారు రెండు ప్రాణాలు సురక్షతంగా ఉన్నాయని వారి కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.108 వల్ల ఎన్నో ప్రాణాలు నిలుస్తున్నాయి రోడ్డు ప్రమాదాలు కావచ్చు,గర్భిణీ స్త్రీలకు,మరెన్నో సమ



స్యలకు 108 సిబ్బంది ఒక్క ఫోనుతో ఆ కుటుంబ సభ్యులకు మేమున్నామంటూ తక్షణమే చేరి ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారు.మీ సేవలు అమూల్యమైనవి అని ప్రజలు హర్షం వ్యక్తపరిచారు.108 వాహనంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పడాల అభిరామ్,పైలట్ వేగోలపు అనీల్ కుమార్,ఆశ వర్కర్ శారద ఉన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

వాస్తవం


మల్లిపల్లి కస్తూర్బా వసతి పాఠశాలకు

# స్వీపర్‌కి ఆహ్వానం

వాస్తవం : వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు వేములవాడ మండలం మల్లిపల్లి గ్రామంలోని ప్రభుత్వ కస్తూర్బా బాలికల వసతి పాఠశాల, కళాశాలలో స్థానిక మహిళ స్వీపర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని ఆహ్వానించారు. అర్హత గల అభ్యర్థులు మండల రూరల్ విద్యాధికారి కార్యాలయంలో ఈ నెల 9న సాయంత్రం ఐదు లోగా సంప్రదించాలని రూరల్ మండల విద్యాధికారి ఎల్ కిషన్ తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఎస్.ఐ దిలీప్

జాతీయ రహదారి భద్రతా మాసం

సందర్భంగా ఆటో డ్రైవర్లకు అవగాహన



వాస్తవం : ధర్మసాగర్

రహదారి భద్రతలో డ్రైవర్ల పాత్ర ఎంతో ముఖ్యమని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని ధర్మసాగర్ ఎస్ ఐ ఎల్.దిలీప్ అన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసం కార్యక్రమాల్లో భాగంగా ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ . శ్రీధర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం ధర్మసాగర్ సెంటర్‌లో ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలకు పూర్తి డాక్యుమెంట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని,డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత,ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు,వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ల వినియోగం వల్ల కలిగే నష్టాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.రోడ్ క్రాసింగ్ సక్రమంగా పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశంఉందని,ట్రాఫిక్ భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ధర్మసాగర్ పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాదారులు

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



వలిగొండ : వాస్తవం

ప్రమాదాల నివారణకు వాహనాదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాం రెడ్డి అన్నారు మంగళవారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా హైదరాబాదుకు చెందిన ప్రముఖ మెజీషియన్ రామకృష్ణ కళ్ళకు గంతలు కట్టుకొని స్థానిక పవిత్రాత్మ పాఠశాల నుండి సాయి గణేష్ ఫంక్షన్ హాల్ వరకు రోడ్డు మార్గం ద్వారా బైకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సీటు బెల్టు ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్ రూల్స్ పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థాని క ఎం ఈ ఓ భాస్కర్ ఎస్సై యుగంధర్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు హర్షవర్ధన్ రెడ్డి ప్రణీత్ రెడ్డి నాయకులు కొండూరు బాలరాజు స్వామి రాజు పాలకూరల వెంకన్న ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**నెల రోజుల్లో 280 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి**

**ప్రతి ఎంపీడీఓ రోజు 10 ఇండ్ల పురోగతిని పరిశీలించి**

**లబ్ధిదారులతో సమావేశం కావాలి**

**బి జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్బి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, మండల ప్రత్యేక**

**అధికారులు,ఎంపీడీఓలు,ఏఈలతో సమావేశం**

వాస్తవం : రాజన్న సిరిసి (ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశమయ్యారు.ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్షంచారు.జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,408 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,571 ముగ్గు పోశామని, 4,544 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 3,193 ఇండ్లు గోడల లెవెల్ లో, 2,370 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని జిల్లాఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు.ముగ్గు పోసిన వారితో ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు.ప్రతి ఎంపీడీఓ ప్రతి రోజు 10 ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం కావాలని సూచించారు. తాను ఏదో ఒక మండలంలో ఆకస్మిక తనిఖీ చేస్తానని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ఇసుక, ఇటుకులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు, ఫోన్ నంబర్లు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. లబ్దిదారుల నుంచి ఇంటి నిర్మాణ పనుల అడ్వాన్స్ తీసుకొని వెళ్ళిపోయిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పనులువినియోగించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని,సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓలు ఆదేశించారు.పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లపై వచ్చిన దరఖాస్తులను ఆయా ఎంపీడీఓలు పరిష్కరించాలని ఆదేశించారు.అధికారులకు అభినందనరాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలంలో 23 ఇందిరమ్మ ఇండ్లు, తంగళ్ళపల్లి మండలంలో 14 పూర్తి చేసిన ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులను అభినందించారు. మిగితా మండలాల వారు ప్రణాళిక ప్రకారం ఇండ్లను పూర్తి చేయించాలని సూచించారు. పూర్తి అయిన ఇండ్లను గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. రానున్న నెల రోజుల్లో జిల్లాలో మొత్తం 280 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్,మండల ప్రత్యేక అధికారులు గీత,అఫ్జల్ బేగం, లక్ష్మ రాజం,రవీందర్ రెడ్డి,హనుమంతు,షరీఫుద్దిన్,రామకృష్ణ, క్రాంతి,నజీర్ అహ్మద్,ఎంపీడీఓలు,ఏఈలు,పాల్గొన్నారు.




## టిఆర్ టిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో

# మార్పు బాలకృష్ణమ్మ ఘన వర్ధంతి

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు మార్పు బాలకృష్ణమ్మ 13 వ వర్ధంతి కార్యక్రమాన్ని టిఆర్ టిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మార్పు బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ లు మాట్లాడుతూ..1930 జూన్ 13 న శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన మార్పు బాలకృష్ణమ్మ తండ్రి నుండి కమ్యూనిస్ట్ భావాలను పుణికి పుచ్చుకొని తుది శ్వాస విడిచేవరకు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాట పంథనే కొనసాగించారన్నారు. 1974 నుండి 1985 వరకు 11 సంవత్సరాలు శాసన మండలి సభ్యునిగా ఉన్నాడన్నారని, శాసన మండలిలో ప్రోగ్రెసి డెమోక్రటిక్ ఫ్రంట్ కి నాయకుడుగా ఉండి శాసన మండలిని ఉపాధ్యాయ ఉద్యమ వేదికగా మార్చారన్నారు. 1987 నుండి 2008 వరకు 30 సంవత్సరాలుఏపి టిఎఫ్ 1938 ఉమ్మడి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా కొనసాగారన్నారు. ఉపాధ్యాయ ఉద్యమకర్తగా అనేక విజయాలు సాధించారన్నారు. ఉపాధ్యాయులకు చరిత్రాత్మకమైన రీగ్రూప్ఇన్ స్కేల్, అప్రయత్న పదోన్నతి సాధించి పెట్టారని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కు కూడా డిఏ, గ్రాట్యుటీ, ఫించన్, మెరుగైన వేతనసవరణ సాధించడంలో కూడా ప్రధాన భూమిక నిర్వహించారన్నారు. ఆయన 2013, జనవరి 6 న తుది శ్వాస విడిచే వరకు ఉద్యమకర్తగా, ఉపాధ్యాయులకు మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. ఉపాధ్యాయ లోకానికి ఇన్ని సేవలను అందించిన మహనీయునికి టిఆర్ టిఎఫ్ జిల్లా నాయకులు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆసాని అనిల్ రెడ్డి, నాయకులు గోలి రాధకిషన్, గుగులోతు రమేష్, ఇప్పకాయల ప్రకాష్, గాజెంగి విష్ణు, సుల్తాన్ రాజు, బూట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మృత హోంగార్డ్ దేవయ్య కుటుంబానికి అండగా ఉంటాం

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

దేవయ్య అంత్యక్రియలలో పాల్గొని, పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులు

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖలో 26 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న దేవయ్య మరణం తీరనిలోటని,దేవయ్య కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన దేవయ్య సోమవారం విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలోని క్రషర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారు. మంగళవారం నిర్వహించే దేవయ్య అంత్యక్రియలలో పాల్గొని దేవయ్య పార్తివదేహానికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.



దేవయ్యకు భార్య,నాలుగురు పిల్లలు ఉన్నారు. పోలీసు వ్యవస్థకు హోం గార్డ్ దేవయ్య మరణం తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఎస్పీ మహేష్ బి గితే, సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ లు నాగేశ్వరరావు, రవి, మొగిలి, ఆర్ఐ మధుకర్,యాదగిరి, రమేష్, ఎస్ఐ ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక

వాస్తవం : నడిగూడెం

స్థానిక సాంఘిక సంక్షమ బాలికల గురుకుల పాఠశాలలో సాంఘిక శాస్త్రం(టీజీటీ) ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న అంబటి సాయమ్మ, సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఈనెల 3న నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు సావిత్రిబాయి పూలే అవార్డులకు పలువురు ఉపాధ్యాయులను ఎంపిక చేయగా సాయమ్మ జిల్లా స్థాయిలో పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 8న సూర్యాపేటలో నిర్వహించే అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆమె జిల్లా అధికారుల నుండి అవార్డును స్వీకరించనున్నారు. అవార్డుకు ఎంపికైన సాయమ్మను



ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత, ఉపాధ్యాయులు అభినందించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



మద్నూర్ గ్రామ పంచాయతీ

## పాలక వర్గ సమావేశం



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని మంగళవారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉష ఆధ్వర్యంలో పాలక వర్గ మొదటి సమావేశం నిర్వహించారు. గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు గురించి చర్చించారు. గల్లీలలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం చేపట్టవలసిన చర్యలు, ముళ్ల పొదల తొలగింపు, గుంతలు రోడ్ల బాగు చేయడం గురించి చర్చలు జరిగినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ వట్నాల్ రమేష్, వార్డ్ సభ్యులు, కార్యదర్శి సందీప్ కుమార్, ఉన్నారు.

## మాటిచ్చాడు కోతులను పట్టించాడు



వాస్తవం : జగదేవపూర్

స్థానిక సంస్థల ఎన్నికలు జగదేవపూర్ సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ ప్రచారంలో భాగంగా గ్రామంలో కోతుల బెడద పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్ గౌడ్ కోతులను పట్టించడానికి మూడు చోట్ల బోనులను ఏర్పాటు చేయించారు. ఇచ్చిన హామీని నెరవేర్చడంతో గ్రామస్తులు సర్పంచిని ప్రత్యేకంగా అభినందించారు.

# రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దుతా

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్**

**వాస్తవం : గోదావరిఖని**



పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం కార్మిక క్షేత్రంలో ప్రజల అవసరం కోసం పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదని, ఇందుకోసం మరిన్ని నిధులు కేటాయించాలనిశాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అసెంబ్లీ సమావేశాలలో స్పష్టం చేశారు. 3 లక్షల జనాభా ఉన్న కోల్ బెల్టు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సరిపోవడం లేదని పేర్కొన్నారు. అయితే 140 కోట్ల వ్యయం తో కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రిని పూర్తి చేయాలని కోరారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆసుపత్రిని పూర్తిచేస్తే ప్రజలకు వైద్య అవసరాలు తీర్చినట్లు అవుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఇక్కడున్న ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం 2వేల వరకు అవుట్ పేషెంట్లు వస్తూ ఉంటారని,వారికి అవసరమైన మందులు అందుబాటులోఉంచాలన్నారు. 20 కోట్లతో నిర్మించిన క్యాథ్ ల్యాబ్ ను ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులను ఎమ్మెల్యే కోరారు. పారిశ్రామిక ప్రాంతంలో అధికంగా కాలుష్యం వల్ల గుండెపోటు మరణాలుఎక్కువవుతున్నాయని, వాటిని నివారించేందుకు అధునాతన వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే సింగరేణి సంస్థ, ఎన్టీపీసీ విద్యుత్ పరిశ్రమ సంబంధించిన సి ఎస్ ఆర్ నిధుల తో ఆసుపత్రులను మరింతగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అయితే గతంలో సింగరేణికి సంబంధించిన 500 కోట్ల నిధులతో మెడికల్ కాలేజీని నిర్మించగా ప్రస్తుతం అందులో మరిన్ని సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా తీర్చిదిద్ది, పూర్తిస్థాయిలో వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.

**ఏ.బీ.వీ.పీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా**

# సావుల ఆదిత్య



**వాస్తవం : హుస్నాబాద్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు గత మూడు రోజులుగా విజయవంతంగా నిర్వహించారు. ఈ మహాసభలలో రాష్ట్ర స్థితిగతులపై అనేక విద్యారంగా సమస్యలపై సంక్షమ గురుకుల హాస్టల్ స్థితిగతులపై చర్చించి విద్యారంగా సమస్యల పరిష్కారానికై రాబోవు కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. అనంతరం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. అందులో భాగంగా సావుల ఆదిత్య స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం సావుల ఆదిత్య మాట్లాడుతూ హుస్నాబాద్‌లో కార్యకర్త స్థాయి నుండి ఈరోజు రాష్ట్ర కమిటీలో చోటు దక్కడం సంతోష కరంగా ఉందని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందించడానికై సమాజ సేవకై అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

# పెన్ టెక్స్ రోవర్స్ పరికరాలు ప్రారంభం

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : వేములవాడ**



అధునాతన పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో ఇండ్ల, స్థలాల కచ్చితమైన కొలతల వివరాలు అందుబాటులోకి వస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. సర్వే అండ్ సెటిల్మెంట్ శాఖ హైదరాబాద్ నుంచి కేటాయించిన మూడు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలు జిల్లాకు చేరుకోగా, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్‌గడ్డం నగేష్, ఇన్స్ స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష భూసర్వే కార్యక్రమం కింద పట్టణంలోని అన్ని గృహ, ఇతర అన్ని వివరాలను పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు నమోదు అవుతాయని వెల్లడించారు. దీంతో ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు ఈ పరికరం ద్వారా సర్వే చేస్తారని, ఆ వివరాలు శాటిలైట్ లో నమోదు అయి, కచ్చితమైన సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఇద్దరు డిప్యూటీ సర్వే ఇన్స్ స్పెక్టర్ వెంకటాచారి, వెంకటరత్నం, ఐదుగురు సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లకు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలపై కంపెనీ బాధ్యులు మూర్తి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాం రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**లక్ష్మపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో**

# ఘన సన్మానం



**వాస్తవం : గోదావరిఖని**


పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుమ్మునూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గుమ్మునూర్ సర్పంచ్ చెరుకుతోట సురేష్, ఉప సర్పంచ్ నక్క కుమార్ అలాగే గ్రామ కార్యదర్శిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు పోనగంటి రమేష్, లక్ష్మపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొని అంగన్‌వాడీ కేంద్రం పాత్రను, బాలల భవిష్యత్ నిర్మాణంలో దాని ప్రాధాన్యతను వివరించారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో అంగన్‌వాడీ కేంద్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అందరికి అంగన్‌వాడీ కేంద్రం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**వాస్తవం : తంగళ్ళపల్లి**



వైద్యారోగ్య శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు అన్ని వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ.హెచ్.సీ)ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఇమ్యునైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణలో పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఏ.ఎన్.ఎం. లతో మాట్లాడి క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, గర్భిణీల ఆరోగ్య విషయాలపై దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దీని ద్వారా ముందు గానే వ్యాధి లక్షణాలను గుర్తించి, అవసరమైన చికిత్స అందించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. రిజిస్టర్ లు అన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణం, పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని వైద్యాధికారికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.



# రోడ్డు ప్రమాదాలపై సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం

వాస్తవం : తిరుమలగిరి.



సూర్యాపేట జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి గ్రామ ప్రజలకు యువకులకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ బర్ల వెంకన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 26 వేల రోడ్డు ప్రమాదాలు, 8 వేల మరణాలు సంభవిస్తుండగా ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల ద్వారా 22 మంది ప్రాణాలు కోల్పోతున్నారని మాట్లాడినారు. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమన్నారు. వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు వాడాలని రోడ్డు భద్రత నిబంధనలను పాటించి ప్రతి ఒక్కరు ప్రాణాలు కాపాడుకోవాలని సాంస్కృతిక సారథి కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జోగు సరళ, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు. గంట బిక్షపతి, గడ్డం ఉదయ్,మాగి శంకర్,పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, కుందమల్ల నాగలక్ష్మ, ములకలపల్లి మల్లమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి నూతన సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు సన్మానం

వాస్తవం : తంగళ్ళపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ మోర లక్ష్మరాజం,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,వార్డ్ మెంబర్ పసుల వేణు లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ నారాయణ.పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని సన్మాన కార్యక్రమం లో సర్పంచ్,ఉపసర్పంచ్ లను కోరిన ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ నారాయణ.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని ,మధ్యలో ఆగిపోయిన బిల్డింగ్ నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వచ్చే సంవత్సరం లోపు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్న సర్పంచ్ మోర లక్ష్మరాజం,ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, సర్పంచ్ మోర లక్ష్మరాజం,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,వార్డ్ మెంబర్ వేణు,ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు స్వామి,ఎడుమల హనుమంత్ రెడ్డి, రాపల్లి ఆనందం,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు..

# చట్టాలపై అవగాహన సదస్సు

వాస్తవం : కోనరావుపేట






జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి,కార్యదర్శి పి లక్ష్మణాచారి సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్య అతిథిగా సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు చట్టాలు, పిల్లల హక్కులు, బాల పర్యవేక్షణ, బాల్య వివాహాలు, బాలల హక్కుల రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం గాలి పటాలకు ఉపయోగించే చైనా మాంజాపై నిషేధం విధించిందని, కాటన్ దారాలు మాత్రమే వాడాలని కోరారు.ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులుచింతోజు భాస్కర్, న్యాయవాదులుఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, కుంట శ్రీనివాస్,తవుటు మధు, పాఠశాలప్రధానోపాధ్యాయులుఆడెపు రాజేశం, ఉపాధ్యాయినిఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు, న్యాయ సేవాధికార సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం గౌరవ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు రహదారి భద్రత కార్యాచరణ 2026పై రూపొందించిన వాల్ పోస్టర్లను కొనరావుపేట బస్ స్టాండ్ ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రహదారి భద్రతా నియమాలు పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు రహదారి భద్రతకు సహకరించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు.

# శ్రీ బద్ది పోచమ్మ తల్లికి ఘన బోనాలు

## ఆలయంలో భక్తుల రద్దీ




వాస్తవం: వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మ తల్లికి మంగళవారం భక్తులు ఘన బోనంతో ఊరేగింపుగా వచ్చి నైవేద్యం సమర్పించారు.మహాశివరాత్రి జాతర మహోత్సవానికి ముందు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవానికి ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు సమర్పించడం ఆనవాయితీ కొనసాగుతోంది. భారీ సంఖ్యలో కుటుంబీకులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం, శ్రీ బద్ది పోచమ్మ తల్లికి బోనం సమర్పించేందుకు భక్తులు తరలిరాగా రద్దీ నెలకొంది. ట్రాఫిక్ జామ్ కాగా కొంతమేరకు ఇబ్బందులకు గురయ్యారు.వచ్చే భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# హెల్మెట్ లేనిదే పెట్రోల్ పోయవద్దు

## మాడుగులపల్లి ఎస్సై ఎస్ కృష్ణయ్య



వాస్తవం : మాడుగులపల్లి

ద్విచక్ర వాహనందారులు హెల్మెట్ ధరించి వస్తేనే పెట్రోల్ పోయాలని హెల్మెట్ లేనియెడల ఎట్టి పరిస్థితుల్లో పెట్రోల్ పోయకూడదని మాడుగులపల్లి ఎస్సై ఎస్ కృష్ణయ్య బంకు యజమానులకు సూచించారు మంగళవారం మండల పరిధిలోని కన్నేకల్ మరియు గార్లకుంటపాలెం గ్రామాలలో ఉన్న పెట్రోల్ బంక్ మేనేజర్లు సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరిగి తలకు తీవ్ర గాయాలు తగిలి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ నేపథ్యంలో మోటార్ వాహనాల చట్టం 1988 ప్రకారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఉద్దేశంతో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నో హెల్మెట్ నో పెట్రోల్ అనే నినాదాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు.



# ఎంపీ రఘునందన్ రావు కలిసిన బిజెపి నాయకులు

### పలు అంశాలపై వినతి పత్రం అందజేత

వాస్తవం : జగదేవపూర్



మండల కేంద్రమైన తిగుల్ గ్రామంలోని బిజెపి నాయకులు ఎంపీ రఘునందన్ రావు ను కలిసి గ్రామంలోని వివిధ సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని వేణుగోపాలస్వామి గుడి పూర్తి కాకపోవడం, గుడికి సంబంధించిన భూములు అన్యాక్రాంతమైయ్యే క్రమంలో కాపాడాలని ఎండోమెంట్ ఆఫీసర్లకు గుడికి సంబంధించిన ఆస్తులు,ఆర్థిక విషయాల గురించి గ్రామ ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తిగుల్ నుండి అక్కారం వరకు రోడ్డు మ్యాప్ తయారు చేసినప్పటికీ కూడా నాయకుల నిర్లక్ష్యం వలన ఆగిపోయిందని ఆ రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించాలని వారు తెలియజేశారు. మండలంలోనే తిగుల్ మేజర్ గ్రామ పంచాయతీ అయినప్పటికీ బస్టాండ్ సౌకర్యాలు కూడా లేనందున వాటి ఏర్పాటు విషయమై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సానుకూలంగా స్పందించారని మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు పనికంటి కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కయ్యం ఉపేందర్ రెడ్డి,అయ్యాలం,కనకయ్యలు ఉన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలి

### సహాయ కమిషనర్ సుప్రియ

శంకరపట్నం : వాస్తవం



సమ్మక్కఉసారలమ్మ జాతర ఏర్పాట్లను మరింత వేగవంతం చేయాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ అన్నారు. మంగళవారం ఆమె కేశవపట్నంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సమ్మక్కఉసారలమ్మ గద్దెల ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను ఆమె పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం సమ్మక్కఉసారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవో మారుతి రావు, గ్రామ సర్పంచి రాజేంద్రప్రసాద్, ఎంపీటీ ప్రభాకర్, ఉత్సవ కమిటీ ఛైర్మన్ గుర్రం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

### జిల్లా రవాణా అధికారి గోపీనాథ్

వాస్తవం : మంచిర్యాల జిల్లా ప్రతినిధి



రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి గోపీనాథ్ తెలిపారు. మంగళవారం ఉత్సవాలలో భాగంగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ఎం వి ఐ లు సిహెచ్. రంజిత్ కుమార్, ఏ. కిషోర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నియంత్రిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు, బస్సులలో, ఆటోలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల బస్సుల ధ్రువపత్రాలు,స్థితిగతులనుపరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డోన్ డామినిక్, ప్రిన్సిపాల్ జోసెఫ్,సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బీమా రంగంలో 100%

# ఎఫ్‌డీఐ దేశానికే ప్రమాదకరం



వాస్తవం : కోదాడ

భీమా రంగంపై విదేశీ గుత్తాధిపత్యమా? ఎస్.ఎస్. శ్రీనివాసరావు ధ్వజంమెత్తారు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం అత్యంత విచారకరమని ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఎస్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం కోదాడలో ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల దేశీయ పొదుపు నిధులు విదేశీ కంపెనీల పరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, విదేశీ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ వేయడం వల్ల దేశ భద్రతకు,సామాన్యుల పాలసీల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. సామాన్య ప్రజల నమ్మకానికి చిహ్నమైన భీమా రంగాన్ని లాభాపేక్ష కలిగిన విదేశీ సంస్థలకు అప్పగించడం వల్ల పాలసీదారుల ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పునరాలోచన చేసి వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

### అక్రమంగా మట్టి తరలిస్తున్న

# ట్రాక్టర్‌లు పట్టివేత



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ లను పోలీసులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి బండపల్లి గ్రామానికి చెందిన ఎటువంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ప్రకటించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగచాటుగా ఇసుక, మట్టి తరలిస్తే చర్యలు తప్పదని హెచ్చరించారు.

# సాంబయ్యపల్లి గ్రామంలో యూత్ క్లబ్ ఎన్నికలు

వాస్తవం : రామడుగు

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం సాంబయ్య పల్లి గ్రామంలో శ్రీ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా లింగంపల్లి శ్రీనివాస్ (లెక్చరర్ ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఉపాధ్యక్షులు గా లింగంపల్లి శ్రీనివాస్,క్యాషియర్ గా మోదంపల్లి రాజేష్, కార్యదర్శిగా కట్టెకుల రాజకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు, గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుంటామని అన్నారు. ఎన్నికైన వారికి యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.





# సుబ్బారాంపల్లిలో దారుణ హత్య

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

గత నెల రోజుల క్రితం కూలి పని కోసం వన్ ఎ. 2.ఏ 3. మరొక.20 మంది కూలీలు చెన్నూరు మండలం సుబ్రంపల్లి గ్రామ శివారులో మహమ్మద్ హవాజుద్దీన్ తండ్రి పేరు సిరాజుద్దీన్ చెందిన ఇటుక బట్టీల్లో పనిచే యుటకు కూలీలుగా వచ్చినారు అక్కడే కలిసి రూములో ఉంటున్నారు అలాగే ఎ.1 ఎ.3 నలుగురు.కలిసి ఒక రూములో ఉంటున్నారు తేదీ.04-1-2026 ఉదయం మృతుడు జెనేతు ద్వారా నుండి సెల్ఫోన్ లాక్కొని గొడవ పడుతూ అరుస్తూ ఉండడంతో ఖ3 మైనర్ బాలుడు మృతుడు జి నేత్ద్వారా నుండి సెల్ఫోన్ లాక్కొని ఎందుకు గొడవ పడుతున్నా రణి అనగా దానికి మృతుడు ఎ3 మైనర్ బాలుడు ను చేతుల తో కొట్టినాడు దాంతో ఎ3 మైనర్ బాలుడు ఎ1 రాజేందర్ భీమల్ కు ఏ టు శుభ్రత్ కుమార్ కు చెప్పగా దాంతో ముగ్గురు కలిసి జితేన్ దర్వా ను చంపుదామని పథకం వేసి సాయంత్రం కూలి పనులు అయినా తరువాత రూముకి వచ్చినాక సుమారు ఐదు ముప్పై గంటల సమయంలో మేము ముగ్గరం కలిసి జితేన్ ద్వారా ను దొరకబట్టి ఎ1 రాజేందర్ భీమల్ ఎటు సుబ్బరాజ్ కుమార్ లము చేతులతో ఇష్టం వచ్చినట్లు ముఖంపై ముక్కుపై చెవిపై కడుపులో గుద్దినాము తరువాత ఏ వన్ టూ సుప్రాత్ కుమార్ మృతుడు జితేన్ ద్వారా యొక్క కాళ్లను నొక్కి పట్టినాడు ఏవన్ రాజేందర్ భీమల్ ఎ3 మైనర్ బాలుడు రాము రూమ్ లో ఉంటున్నటువంటి ఒక.టవాల్ తో రాజేందర్ మెడకు ఉరిబించి ఊపిరాడకుండా గట్టిగా ఉరివేసి చంపినారు అనంతరం ముగ్గరం కలిసి జ జితేన్ ద్వారా మృతదేహాన్ని రూముల నుండి బయటకు మూసుకొని వచ్చి బయట చెట్టు కింద పడి వేసి తరువాత అక్కడే ఉన్న ఇటువంటి మిగతా కూలీలకు అయినటువంటి ముసురు ద్వారా సునీల్ వద్దకు వెళ్లి జి నెట్ ద్వారాను హత్య చేశాము అని వారితో చెప్పగా దాంతో వారు మా ఓనర్ చెప్పిన మనీ అనడంతో వారు భయపడి అక్కడి నుండి పారిపోయారు అనంతరం వారి వద్ద డబ్బులు లేకపోవడం వలన ఇంటికి వెళ్లలేక అడవి ప్రాంతాలలో తిరుగుతూ ఈరోజు అనగా తేదీ 6-1 2006 రోజున వారి యొక్క జజీతండబ్బులు అడిగి సామాన్లు తీసుకొని ఒరిస్సాకు పారిపోదామని వస్తుండగా ఆస్నాద్ ఎక్స్ రోడ్ వద్ద పోలీ



స్ వారు పట్టుకున్నారు. అనంతరం వారి వద్ద హత్యకు ఉపయోగించిన ఒక టవల్ సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది నేరస్తులను వెంటనే పట్టుకోవడం లో కృషి చేసిన చెన్నూరు సిఐ దేవేందర్ రావు ఎస్సైలు సుబ్బారావు శ్యామ్ పటేల్ లను రామగుండం పోలీస్ కమిషనర్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జయపూర్ అభినందించారు.

## ఖని న్యాయవాదుల క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాలు

### బార్ అసోసియేషన్ సభ్యులు

వాస్తవం : గోదావరిఖని

జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ గోదావరిఖని ఆధ్వర్యంలో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించిన శ్రీనివాసరావు, అదనపు జిల్లా న్యాయమూర్తి హాజరైన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట్, సచిన్ రెడ్డి,రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ దుర్వ వెంకటేష్,ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతరం పని ఒత్తిడలో ఉంటారని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఒత్తిడిని దూరం చేయడానికి దోహదం చేస్తాయని ఈ క్రీడా కార్యక్రమాలు స్వర్గీయ గోషిక ప్రకాష్ న్యాయవాది స్మారకార్థం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్ ,జనరల్ సెక్రటరీ సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, క్రీడా మరియు సాంస్కృతిక



కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, సంయుక్త కార్యదర్శి ముచ్చుకుర్తి కుమార్, కోశాధికారి ఉమర్, గ్రంథాలయ కార్యదర్శి పేర్క మనోహర్, కార్యవర్గ సభ్యులు పంగ శంకర్, శోభారాణి, శ్రీధర్, గాదె శ్రీలత, సభ, తబస్సుమ్, సీనియర్ న్యాయవాది చందాల శైలజ, గవర్నమెంట్ ప్లీడరు శాంతన్ కుమార్, గొర్రె రమేష్, గుర్రాల రాజేందర్, ఇరుగురాళ్ల మహేందర్, ఇరుగురాళ్ల సంతోష్, తదితర సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం

వాస్తవం : శేర్లింగంపల్లి

మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యల పై గౌరవ ట్రాఫిక్ సిఐ శ్రీ ప్రశాంత్ , జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలోని బొల్లారం దారిలో నిత్యం నెలకొంటున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపట్టాలని మియాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ సూచించారు. ట్రాఫిక్ సాఫీగా సాగిపోయేలా తగు మార్పులు చేర్పులు చేయాలని వాహనదారులకు అవస్థలు తగ్గించాలన్నారు. మియాపూర్ చౌరస్తా నుంచి బొల్లారం చౌరస్తా లో జిహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి కార్పొరేటర్ శ్రీకాంత్ పర్యటించారు, మూల మలుపులు, డివైడర్లు, యూటర్న్?లు సహా పలు అంశాలను ఆయన పరిశీలించడం జరిగినది అని, నియోజకవర్గాలకు వారధిగా బొల్లారం రోడ్ అతి కీలకంగా మారిందని, నిత్యం వందలాది వాహనాల రాక



పోకలు సాగిస్తున్నాయని,ట్రాఫిక్ సమస్య వల్ల ఉదయం సాయంత్రం సమహయాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. ట్రాఫిక్ స్తంబించకుండా చేపట్టాల్సిన చర్యలను తీసుకోవాలని,ఎప్పటికపుడు ట్రాఫిక్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కార్పొరేటర్ శ్రీకాంత్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈశ్రీదేవి,ప్రశాంత్,సీనియర్ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్,నరేష్,వెంకటేష్,శివ ముదిరాజ్ వర్క్ఇన్స్పెక్టర్లు అన్వర్, జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

తాగు నీరు తండ్లటా

## తీర్చిన వీర్నపల్లి సర్పంచ్



వాస్తవం : వీర్నపల్లి

వీర్నపల్లి మండలం కేంద్రంలో త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం మిషన్ భగీరథ ఏ ఈ అనిల్ తో చర్చించి పరిష్కారం మారిగాన్ని చూపుతూ, కాలనీవాసుల నీటి సమస్యను పరిష్కారాన్ని సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్ నిర్వర్తించారు కాలనీలో ఏర్పడిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కుల నరేష్ మాట్లాడుతు త్వరలోనే కాలనీలో త్రాగునీరు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ లక్ష్మన్,కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్లో స్నేహిత పేజ్

శంకరపట్నం : వాస్తవం

కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్నేహిత పేజ్ ×× కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మనారాయణ మాట్లాడుతూ విద్యార్థినులు తమకు ఏదైనా సమస్యలు ఏర్పడినప్పుడు భయపడకుండా పాఠశాలలోని స్నేహిత క్లబ్ ద్వారా గాని షీ టీం ద్వారా గాని, చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా గాని పరిష్కరించుకొని మంచి భవిష్యత్తును ఏర్పరచుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ రెడ్డి, షీ టీం సభ్యురాలు సరిత, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్వేత, పాఠశాల స్నేహిత క్లబ్ ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు దేవకీదేవి,పాఠశాల ఇన్స్పెక్షన్ టీం ప్రధానోపాధ్యాయులు దామోదర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల్లో అవగాహన

వాస్తవం : సిరిసిల్ల

రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశానుసారం జిల్లాలో గల మూడు ప్రైవేట్ స్కూళ్లలో రెయిన్ బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల,కృష్ణవేణి టాలెంట్ స్కూల్, కాకతీయ హై స్కూల్లో మంగళవారం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు గురించి వాహనదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో 12 ప్రైవేట్ పాఠశాలలో పాల్గొన్నాయి. రోడ్డు రవాణా ప్రమాదాలు అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు ఇందులో 10 పాఠశాలలు పాల్గొన్నాయి ఇందులో గెలుపొందిన పాఠశాలలకు మొదటి రెండవ మూడవ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి జడ్జిలుగా రిటైర్డ్ అధ్యాపకులు మద్దికుంట లక్ష్మణ్, పిల్లి ధర్మయ్య, అధ్యాపకులు సిహెచ్ వెంకటేరమణ,వేణుగోపాల్ రావు లు జడ్జిలుగా వ్యవహరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్లజిల్లా రవాణా శాఖ సభ్యులు సంగీతం శ్రీనాథ్, జిల్లా రవాణా శాఖ అధికారులు, సహాయక మోటార్ వాహనముల తనిఖీ అధికారులు బేతి రజని, పృథ్వీరాజ్ వర్మ,రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుళ్లు సౌమ్య, రమ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.



# కుక్కడం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు

వాస్తవం : మాడుగులపల్లి

మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని కుక్కడం మరియు చింతలగూడెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరంలో 62 గేదెలకు పలు రకాల వ్యాధులని గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు మరియు 40 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు ,అదే విదంగా గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో లో స్థానిక సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్, వార్డ్ మెంబర్ ఆవుల వెంకన్న,ప్రాథమిక సహకార గొర్రెల సంఘం అధ్యక్షులు ఉరిబండి శ్రీనివాస్ యాదవ్,నల్గొండ జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయసంచాలకులు డాక్టర్ జూలకంటి వెంక రెడ్డి,మాడుగులపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ తులసి,జె వి వో శ్రీలత,గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రులు నరేందర్. సందీప్,శ్రీనివాస్,ఆఫీస్ సిబ్బంది జయమ్మ,రాకేష్, వినోద్ మరియు కుక్కడం గ్రామ రైతులు చింతలగూడెం రైతులు శ్రీకాంత్ రెడ్డి,శివ,తదితరులు ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ వర్కర్‌ను తొలగించడం పట్ల నిరసన

వాస్తవం : మాడుగులపల్లి

మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామపంచాయతీలో గత 30 సంవత్సరాలుగా ఎంపీడబ్ల్యు వర్కర్ గా పనిచేస్తున్న దాసరి నర్సయ్య ను ఎలాంటి కారణం లేకుండా రాజకీయ కోణంలో వారికి గత 14 నెలలుగా జీతం ఇవ్వక పోగా నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సర్పంచ్ విధుల నుంచి తొలగించి తీర్మానం చేయడం జరిగింది. అందుకు నిరసనగా గ్రామస్తులు మరియు దాసరి నర్సయ్య కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో గత 30 సంవత్సరాలుగా వారు పంపు ఆపరేటర్ గా పని చేస్తున్నారని రాజకీయ దురుద్దేశంతో మంగళవారం నూతనంగా ఏర్పడిన పాలకవర్గం నరసయ్యను తొలగించడం పట్ల వారి కుటుంబానికి తీరని అన్యాయం చేయడం జరిగిందని తీవ్ర అసంతృప్తి వెల్లడించారు. తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారుడు పోకల రాజు ,మాజీ సర్పంచ్ గడ్డమీది సైదులు,ప్రస్తుత వార్డ్ మెంబర్లు కేసాని పూర్ణయ్య, పొనుగోటి అరుణ,నాంపల్లి సరిత,చిట్యాల విమలమ్మ మరియు నాంపల్లి జగన్, కేసాని రంగారావు,చింతకాయల సైదులు పాల్గొన్నారు.



# రక్తదాత పాస్టర్ పల్లె శాంతిరాజుకు ఘనంగా సన్మానం

పెద్దపల్లి పట్టణ,మండల పాస్టర్స్ అసోసియేషన్

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట గ్రామానికి చెందిన పల్లె శాంతిరాజును మంగళవారం పెద్దపల్లి జిల్లాకు చెందిన పాస్టర్లు ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి పట్టణ,మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం రంగంపల్లిలోని బెత్సస్థ ప్రార్థనా మందిరంలో ప్రార్థన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె శాంతిరాజ్ పాస్టర్ గా,పత్రిక సంపాదకీయునిగా కొనసాగుతూ సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని బిషప్ అన్నారు. కుల మతాలకు అతీతంగా మానవత్వంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు,ఆయా ఆపరేషన్ సమయంలో ఇప్పటికి 24 సార్లు పల్లె శాంతిరాజ్ రక్తదానం చేయడం యువతకు ఆదర్శనీయమని పాస్టర్ కృపారావు అన్నారు. రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లా మరింత అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని పాస్టర్లు అందరూ ప్రార్థనలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాస్టర్లు ప్రార్థిస్తూ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ప్రభాకర్,ప్రసాద్,డిఎల్ డేవిడ్,నతానియేలు ,ఐజాక్,చందర్,జాన్ కిరణ్,రమేష్ స్టీఫెన్,తిమోతి, నాగేశ్వరరావు,డేవిడ్,రాబర్ట్,అరుణ్ కుమార్,రమేష్, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన డి.ఈ.ఓ



వాస్తవం : నడిగూడెం

మండల కేంద్రంలోని జీవిబి పాఠశాల,జిల్లా పరిషత్ హై స్కూల్తో పాటు మండలం లోని బృందవనపురం, గోపాలపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాధికారి అశోక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాస్ లు నిర్వహించాలన్నారు. పాఠశాల లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అంతకు ముందు కేజీబీవీ పాఠశాలలో హాస్టల్ గదులను పరిశీలించారు. బృందావనపురంలోని భవిత సెంటర్ ను సందర్శించారు. అనంతరం మండల విద్యావనాల కేంద్రాన్ని సందర్శించి మండలంలోని పాఠశాల లకు రిపోర్ట్ పంపి సకాలంలో సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఉపేందర్ రావు,సిఆర్పిలు రామారావు,గోవర్ధన్,ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ నాగరాజు, రాజశేఖర్ రెడ్డి, ఉన్నారు.

పుట్టినరోజు శుభాకాంక్షలు

# తెలిపిన బరిగల జ్ఞానేశ్వర్,వారి టీం



వాస్తవం : జూబ్లీహిల్స్

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతమ్ రావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం వారిని క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో ఘన సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్,వారి టీం. ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బరిగల జ్ఞానేశ్వర్ టీంలో పులి రామ్మోహన్, బడుగు సతీష్,రామ్ దారి బాబు ఉన్నారు.

# ప్రాణాలను కాపాడిన టచ్ ఆసుపత్రి

23 ఏళ్ల యువకుడికి భారీ గుండెపోటు

సమయానికి చికిత్సతో ప్రాణాపాయం తప్పింది అన్న వైద్యులు

మంచిర్యాల : వాస్తవం




మంచిర్యాలలోని టచ్ హాస్పిటల్‌లో అరుదైన హృదయ చికిత్సతో ఓయువకుడి ప్రాణాలు కాపాడారు. మంచిర్యాల జిల్లా కన్నెపెల్లి మండలం గొల్లగట్టు గ్రామానికి చెందిన వెంకటేష్ (23)కు తీవ్రమైన ఛాతి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చేరిన వెంటనే నిర్వహించిన పరీక్షల్లో అతనికి భారీ గుండెపోటు (మాసివ్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్షన్) వచ్చినట్లు వైద్యులు గుర్తించారు. రోగి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో కార్డియాలజిస్ట్ డా.రాజేష్ భోర్కుందే తక్షణమే యాంజియోగ్రఫీ చేయించారు. ఈ పరీక్షల్లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన ధమని పూర్తిగా (100 శాతం) మూసుకుపోయినట్లు వెల్లడైంది. ఆలస్యం చేస్తే గుండె కండరాలకు శాశ్వత నష్టం వాటిల్లే ప్రమాదం ఉండటంతో,డా.రాజేష్ భోర్కుందే నేతృత్వంలోని వైద్య బృందం అత్యవసరంగా శస్త్రచికిత్స చేసి ధమనిని విజయవంతంగా తెరిచారు. చికిత్స అనంతరం యువకుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స అందించడంతో కుటుంబానికి ఆర్థిక భారం తప్పింది. ఛాతి నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి రావాలని వైద్యులు సూచించారు. జన్మభూమి నగర్‌లోని టచ్ హాస్పిటల్ అత్యవసర హృదయ చికిత్సలో మరోసారితన నైపుణ్యాన్ని చాటుకుందని స్థానికులు ప్రశంసించారు.

## రహదారి భద్రత నిబంధనలను

# ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మంచిర్యాల జిల్లా ప్రతినిధి





రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరుతప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలంలో గల టోల్ ప్లాజా వద్ద 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు – 2026 పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జి.ఎం.(టి) ఒ పి.డి._.ఎన్. అజయ్ మణికుమార్ లతో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షతంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరణానికి గురవుతున్నారని, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తుందని తెలిపారు. వాహనాన్ని వేగంగా నడపడం, పరిమితికి మించి లోడ్ తో ప్రయాణించడం కారణంగా వాహనాలు అదుపు తప్పుతాయని, అందువలన ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించడం, జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల చేయడం, పశువులను రహదారిపైకి వదలడం చేయవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు. జాతీయ రహదారుల సిబ్బంది రహదారి నియమ, నిబంధనలను పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని, రహదారులపై పని చేసే సిబ్బంది సైతం పని చేసే సమయంలో సేఫ్టీ కిట్స్ ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన కండిషన్ లో ఉన్న వాహనాన్ని మాత్రమే ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ లో మాట్లాడవద్దని, ట్రాఫిక్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రహదారులపై వేగ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## వెనిజువెలా దేశ అధ్యక్షుడు మధురో దంపతులను వెంటనే విడుదల చేయాలి



వలిగొండ : వాస్తవం

అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ వెనిజుల దేశంపై అక్రమంగా దాడి చేసి అధ్యక్షులు మధురో దంపతులను న్యూయార్క్ జైల్లో బందీలుగా ఉంచిన వారిని బెషరదుక విడుదల చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో మెయిన్ రోడ్డు పై నిరసన తెలిపి మాట్లాడుతూ వేనేజు వేల దేశ రాజధాని కారాకాస్ లోని చమూరు బావులను కొల్లగొట్టడానికి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ క్షపానులతో రైట్లతో వికార దాడులు చేసి ఏడు చోట్ల విధ్వంసం సృష్టించారని బెడ్ రూమ్లో ఉన్న మధురో దంపతులను యుద్ధనౌకలో బందీలుగా తీసుల్లి న్యూయార్క్ జైల్లో నిర్బంధించారని అన్నారు ఇలాంటి దుష్ట చర్యలను అన్ని దేశాలలో అధినేతలు తీవ్రంగాఖండించి నిర్బంధించిన వారిని  విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు భద్రతా పాటించాలి

### జూనియర్ సివిల్ జడ్జ్ భవ్య



వాస్తవం, కోదాడ:

కోదాడ పట్టణంలోని బిల్లింగ్ గ్రామర్ హైస్కూల్లో జరిగిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి కోదాడ జూనియర్ సివిల్ జడ్జి భవ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో చదువుపై దృష్టి పెట్టాలని, మంచి చదువులు చదివి, మంచి ఉద్యోగంలో స్థిరపడాలన్నారు. వాహనాలను నడపాలని ఆలోచన చేయవద్దని పొరపాటున డ్రైవింగ్ చేసి ప్రమాదానికి గురైతే కుటుంబానికి దూరమవుతారని ఆమె అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ వార అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య, పాఠశాల ప్రిన్సిపల్ బెజ్జంకి జగన్ మోహన్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ పిఎస్ఎన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు

# చౌకబారు ఆరోపణలు మానుకోవాలి

బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్



వాస్తవం : కాటారం

కాటారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి నిరాధార ఆరోపణలకు పాల్పడుతున్నారని విమర్శించారు. శ్రీధర్ బాబు దగ్గర మెప్పు పొందాలనే ఉద్దేశంతో మా నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కష్టకాలంలో మంథని నియోజకవర్గ ప్రజలకు పెద్దన్నగా పుట్ట మధుకర్ నిలిచారని,డబ్బులతో కాదు ప్రజాసేవతోనే బీఆర్ఎస్ నాయకులు ప్రజల మద్దతు పొందుతున్నారని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ ప్రజాదరణ తగ్గిందని చూపిస్తున్నాయని అన్నారు. తప్పుడు ఆరోపణలు కొనసాగితే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొండ గొర్ల వెంకటస్వామి,గాలి సడవాలి,మండల అధికార ప్రతినిధి జక్కు శ్రావణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మున్వర్, కామిడీ ప్రమోద్, గాజులవిక్రమ్,పంతకాని చిన్న సడవని,సమ్మయ్య,పైడాకుల మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీనగర్ ఆర్అండ్ఆర్ సైట్‌లో మౌలిక వసతుల కొరతపై కలెక్టర్ ఆగ్రహం

**ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ నగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సీరియస్ అయ్యారు.రామగుండం కోల్ మైన్ విస్తరణకు సంబంధించి ఇటీవల నిర్వహించిన మెగా పబ్లిక్ హియరింగ్‌లో లక్ష్మీ నగర్ అభివృద్ధిపై తీవ్ర స్థాయిలో వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో,కలెక్టర్ స్వయంగా కాలనీని సందర్శించి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.డిసెంబర్ 19న నిర్వహించిన మెగా కోల్ మైన్ ప్రజాభిప్రాయ సేకరణలో రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు,లద్నాపూర్ సర్పంచ్ వనం రామ చందర్ రావు,పలువురు స్థానిక నాయకులు లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ ప్లాట్లలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.మైనింగ్ విస్తరణ కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన ఆర్అండ్ ఆర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి కాలనీని పరిశీలించారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా లక్ష్మీ నగర్ కాలనీవాసులు తమ గోడును వెళ్లబోసుకున్నారు.విద్యుత్ సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేనందున మురుగు నీరు ఎక్కడికక్కడ మురికి కుంటలుగా ఏర్పడడంతో ఆరోగ్య సమస్యలకు దారి తీస్తోందని,కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని,తాగునీటి పైప్ లైన్ వ్యవస్థ లేక రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు.లక్ష్మ నగర్ అభివృద్ధి కోసం ఇటు ప్రభుత్వానికి,అటు సింగరేణి యాజమాన్యానికి పలుమార్లు వినతిపత్రాలు,విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి పనులు ప్రారంభం కాకపోవడం తమను తీవ్ర నిరాశకు గురి చేసిందని కాలనీవాసులు పేర్కొన్నారు.నిర్వాసితుల పునరావాసం అనేది కేవలం ప్లాట్లు కేటాయించడమే కాకుండా,సంపూర్ణ మౌలిక వసతులు కల్పించి గౌరవప్రదమైన జీవనానికి మార్గం సుగమం చేయాలని వారు స్పష్టం చేశారు.ప్రజాభిప్రాయ సేకరణలో లేవనెత్తిన అంశాలపై సుదీర్ఘంగా విచారణ చేపట్టి, లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ కాలనీ అభివృద్ధిలో ప్రభుత్వ శాఖలు,సింగరేణి సంస్థ సంపూర్ణ బాధ్యతతో వ్యవహరించాలని కాలనీవాసులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు.సమస్యలు పరిష్కరించకుండా మైనింగ్ విస్తరణకు అనుమతులు ఇవ్వడం అన్యాయమని, ముందుగా ఆర్అండ్ఆర్ కాలనీల అభివృద్ధి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ పర్శంది సుమన్, సింగరేణి ఎస్టేట్ మేనేజర్ కలవేన ఐలయ్య,ఎన్విరాన్‌మెంట్ ఏజీఎం పారిరెడ్డి రాజిరెడ్డి,సివిల్ డీజీఎం బి.రాజేంద్ర కుమార్,వార్డు సభ్యులు పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొన్నారు.



# పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గ్రామాల్లో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాలపై అవగాహన కల్పించాలి**

**ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాలపై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**



మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో ఉన్న అనాథ,పాక్షిక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలల్లో చదువుకునేలా చర్యలు చేపట్టి,పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్ కు సంక్షమ శాఖ తరపున ఎవరైన హాజరయ్యేలా చూడాలని అన్నారు.అనాథ పిల్లల తల్లి తండ్రుల పేరు మీద ఏవైనా ఆస్తులు ఉంటే అన్యాక్రాంతం కాకుండా పిల్లలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లా సంక్షమ శాఖ నుంచి వచ్చే అనాథ,పాక్షిక అనాథ బాలికల జాబితా ను ఆమోదించి కేజీబీవీల్లో,గురుకులాలో సీట్లు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.బాలల సదనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత స్నాక్స్ అందించడం, ఎంగేజ్ చేయడం వంటి ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు.బాలల సదనం లో పిల్లలకు మంచి ఆహారం మేన్యూ ప్రకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.బాలల సదనం లో పిల్లలు ఎవరు కింద నిద్రపోకుండా బెడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.చదువు ముగిసిన అనాథ పిల్లలు ఏం చేస్తున్నారు అనే అంశం ట్రాక్ చేయాలని అన్నారు.అనాథ పిల్లలు ఎవరికైనా ఏ.టీ.సీ.కోర్సులలో ఆసక్తి ఉంటే నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.చైల్డ్ కేర్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు వచ్చే ప్రతి ఫిర్యాదు అటెండ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా పిల్లలు భిక్షటన చేస్తూ కనిపించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.రైల్వే స్టేషన్, దేవాలయాలు,బస్టాండ్,జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల లో రెగ్యులర్ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లాలో అనాథ ఆశ్రమాలు,వృద్ధాశ్రమాలను అనుమతి లేకుండా నడపడానికి ఆస్కారం లేదని అన్నారు.రిజిస్ట్రేషన్ చేయకుండా నడిపే ఆశ్రమాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామంలో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలని,అనాథ పిల్లలు,పాక్షిక అనాథ పిల్లల,బాల్య వివాహాలు సమాచారం ప్రజల నుంచి మనకు నేరుగా వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.జిల్లాలో ఎక్కడ బాల్యవివాహాలు జరగడానికి వీలు లేదని అన్నారు.జిల్లాలో జరిగే ప్రతి అబార్షన్ కేసు ట్రాక్ చేయాలని అన్నారు.ఆడపిల్ల పుడుతుంది అనే కారణం తో జరిగే అబార్షన్ లను నిలువరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షమ అధికారి వేణుగోపాల్ రావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

**వాస్తవం : కోనరావుపేట**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ కానుకగా కేంద్ర హోం సహాయ మంత్రి, కరీంనగర్,పార్లమెంట్ సభ్యులు, బండి సంజయ్ కుమార్ జన్మదినం శుభ సందర్భంగాకోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి, మర్రిమడ్ల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కోనరావుపేట మండల బిజెపి అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ..కోనరావుపేట మండలం సుద్దాల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి సాయి కృష్ణ పరీక్ష పే చర్చ కార్యక్రమం లో పాల్గొని మన తెలంగాణ లో మన కోనరావుపేట పాఠశాల పేరును తెచ్చి నా ఘనత, అందుకొరకు మీరు అందరు కష్టపడి ఇష్టంగా చదువుతూంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఉన్నారు. విద్యార్థులకు దూర భారం లేకుండా బండి సంజయ్ కుమార్ అందించిన సైకిళ్లు అందించడం జరుగుతుందని, పదవ తరగతి విద్యార్థులకు ఉచిత పరీక్ష ఫీజు చెల్లించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# సిద్దపల్లి వద్ద ఉద్రిక్తత

**అక్రమ కట్టడాలు అంటూ కలెక్టర్ సమక్షంలో కూల్చివేత**
**ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్తులు,భారీగా ట్రాఫిక్ జామ్**

వాస్తవం : రామగిరి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధి సిద్దపల్లి వద్ద ఉద్రిక్తత నెలకొంది. రామగుండం 3 ఏరియా ఓసీ2 విస్తరణలో భాగంగా మండలంలోని రాజాపూర్, బుధవారంపేట పంచాయతీ పరిధి సిద్దపల్లిని సేకరించడానికి సింగరేణి పనులను ప్రారంభించింది. కొద్దిరోజుల క్రితమే రాజాపూర్ గ్రామానికి అధికారులు వచ్చి ఇండ్లకి నంబర్ల వేయడం జరిగింది.అనంతరం సిద్దపల్లి వద్ద ఇండ్లకి నెంబర్లు వేయడానికి ప్రయత్నించగా బుధవారంపేట గ్రామస్తులు అడ్డుకున్నారు. బుధవారం పేట గ్రామాన్ని సింగరేణి పూర్తిగా సేకరించాలని,లేదంటే పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా మంగళవారం రామగిరి పర్యటనలో భాగంలో సిద్దపల్లికి వచ్చిన కలెక్టర్ అక్రమ కట్టడాల నెపంతో సిద్దపల్లి వద్ద రెవెన్యూ,సింగరేణి అధి కారుల సమక్షంలో ఇండ్లను కూల్చివేశారు.దీంతో ఆగ్రహించిన బుధవారంపేట,రాజాపూర్ గ్రామస్తులు మంథని పెద్దపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. తమకు కనీసం సమాచారం ఇవ్వకుండా నోటీసులు ఇవ్వకుండా ఎవరు లేని సమయంలో ఇండ్లను ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న రామగిరి ఎస్సై శ్రీనివాస్ గ్రామస్తులతో చర్చలు జరుపుతున్నారు.దీంతో మంథని పెద్దపల్లి ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.





# పిఎస్ హెచ్ ఎం అసోసియేషన్ క్యాలండర్ ఆవిష్కరణ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ క్యాలెండర్నుమంగళవారం మండల విద్యాధికారి ఓరుగంటి వినయ కూమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలల బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని,ఎఫ్ ఎల్ ఎస్,ఎఫ్ ఎల్ ఎన్ పై పూర్తి శ్రద్దవహించి పిల్లల సర్వతోముఖాభివృద్దికి తోడ్పడాలని, విద్యా నైపుణ్యాలు మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి జలందర్ రెడ్డి, గడప రఘుపతిరావు, జువ్వాడి అనిల్ రావు, కట్కూరి ముఖేష్, ఎలిగేటి శ్రీలత, అన్నాడి రజిత, ధర్మపురి శ్రీనివాస్, శంకరయ్య పాల్గొన్నారు.

**ఏపీపీగా దూడం వెంకటసాంబమూర్తి నియామకం**



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి,అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గాసీనియర్ నాయ్యవాది దూడం వెంకట సాంబమూర్తి నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రభుత్వం తరుపున పోలీస్ క్రిమినల్ కేసుల్లో వాదనలు వినిపించనున్నారు.ప్రభుత్వ ప్రయోజనాల పరిరక్షణకు అనుగుణంగా న్యాయపరమైన వ్యవహారాల్లో తగిన చర్యలు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే విజయ రమణారావు,గోపగాని సారయ్య గౌడ్,నూగిళ్ళ మల్లయ్య, పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్, బార్ సీనియర్,తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

# డెమొక్రటిక్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ



**ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి**
**డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి**

వాస్తవం: చందుర్తి

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గుడిమల్ల సురేష్, ప్రధాన కార్యదర్శి మెట్ట మహేష్ ల ఆధ్వర్యంలో డిటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్ లను చందుర్తి మండలం మర్రిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మంగళవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి,డి టిఎఫ్ స్టేట్ కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి, ఉమారాణి లు హాజరు అయ్యారు..ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉపాధ్యాయులందరు ఉపాధ్యాయ అర్హత పరీక్ష గురించి చాలా ఆందోళన చెందుతున్నారని, 20 ఏండ్ల సర్వీస్ పైబడిన ఉపాధ్యాయులు ఇప్పుడు ఉపాధ్యాయ వృత్తికి అర్హులమని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఉపాధ్యాయులందరు చాలా ఆందోళన చెందుతున్నారని, వెంటనే 2010 సంవత్సరం కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు.పిఆర్ సి గడువు 2023 లోనే ముగిసినందున వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులందరికి పిఆర్ సి ఫిట్ మెంట్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలప్రధానోపాధ్యాయులు డిటిఎఫ్ సీనియర్ బాధ్యులు జలంధర్ రెడ్డి, గడప రఘుపతిరావు, శ్రీనివాస్ యాదవ్, శంకర్ జనార్ధన్,మహేష్, ముఖేష్,శ్రీనివాస్,వేణు,గంగనర్సయ్య,కనకయ్య,సావిత్రి,భార్గవి,జ్యోతి రాణి,సరోజ,పద్మ, తదితరులు పాల్గొన్నారు.

**జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు**

# ఎంపికైన భద్రాద్రి జిల్లా జట్టు

**జిల్లా జనరల్ సెక్రటరీ జి వి రామిరెడ్డి**



భద్రాద్రి కొత్తగూడెం : వాస్తవం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బెంచ్ ప్రెస్ క్రీడాకారులు డిసెంబర్ 13, 14 తేదీలలో ఖమ్మం లో జరిగిన బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకాలు సాధించి,ఈ నెల 7 నుంచి 11 వరకు హర్యానా లోని ఫరిదాబాద్లో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాద్రి జిల్లాకి చెందిన వి.మల్లేష్,డి వి శంకర్ రావు,రంగారావు,భవానీశంకర్,రవీందర్ రెడ్డి,ఎస్ నాగరాజు,హర్షద్,పాండురజు,సి హెచ్ నాగరాజు,బి శేషు,అనే క్రీడాకారులు ఎంపికవడం జరిగింది.వీరు గతంలో అనేక జిల్లా,రాష్ట్ర,జాతీయస్థాయి పోటీలలో, సత్తా చాటినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ ఎంపికైన క్రీడాకారులను పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు,పలు క్రీడా సంఘాల నాయకులు, తదితరులు అభినందించడం జరిగింది.

# హనుమాన్ ఆలయ హుండీ దొంగ అరెస్ట్

వాస్తవం : అందోల్

జోగిపేట పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ఉం డి పగలగొట్టి నగదు చోరీ చేసిన దొంగ ను అరెస్ట్ చేసి నట్టు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు. ఇటీవల దేవాలయంలో ఉండి పగలగొట్టి చోరీ చేసిన కృష్ణ అనే దొం గను సిసి ఫుటేజ్ ద్వారా దొంగను కనుగొన్నట్టు ఆయ న తెలిపారు. ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఆయన పేర్కొన్నారు.



# పారదర్శకంగా హెల్త్

## పారిశ్రామిక ప్రగతికన్నా ప్రజల ప్రాణాలే ముఖ్యం

**సుప్రీంకోర్టు తీర్పు ప్రాతిపదికన హెల్త్**

**హెల్త్‌పాలసీలో రాజకీయాలు పక్కన పెట్టాలి**

**ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించ వద్దా?**

**ఇప్పటికైనా మేల్కోకపోతే.. హైదరాబాద్‌కు ఢిల్లీ పరిస్థితి**

**మంత్రి శ్రీధర్ బాబు**

పారిశ్రామిక ప్రగతి కంటే.. ప్రజల ప్రాణాలే ముఖ్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రాతిపదికన హెల్త్‌పాలసీ తీసుకువచ్చామన్నారు. మంగళవారం అసెంబ్లీలో హెల్త్‌పాలసీపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ హెల్త్‌పాలసీ విషయంలో రాజకీయాలు పక్కన పెట్టాలంటూ ప్రతిపక్షలకు సూచించారు.



**హైదరాబాద్, జనవరి 06:** పారిశ్రామిక ప్రగతి కంటే.. ప్రజల ప్రాణాలే ముఖ్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రాతిపదికన హెల్త్‌పాలసీ తీసుకువచ్చామన్నారు. మంగళవారం అసెంబ్లీలో హెల్త్‌పాలసీపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఈ హెల్త్‌పాలసీ విషయంలో రాజకీయాలు పక్కన పెట్టాలంటూ ప్రతిపక్షలకు సూచించారు. హెల్త్‌పాలసీలో ఏదో మతలబ్ ఉందని ఆరోపణలు చేశారని తెలిపారు. కొండను తవ్వుతూనే ఉన్నారని.. ఎంత తవ్వుతారో తాము చూస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై కావాలనే ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేస్తున్నారంటూ ప్రతిపక్షలపై మండిపడ్డారు. స్వచ్ఛమైన గాలి, నీరు ఇవ్వలేని నాగరికత.. అసమర్థ నాగరికతే అవుతుందని అభివర్ణించారు. అభివృద్ధి పేరిట పర్యావరణ విధ్వంసం జరుగుతోందని ఆయన హెచ్చరించారు. అభివృద్ధి అంటే ప్రకృతిని నాశనం చేయడం కాదన్నారు. పిల్లలకు ఆస్తులు కాదు.. శుభ్రమైన వాతావంణం ఇవ్వడమే నిజమైన వారసత్వమని ఈ సందర్భంగా మంత్రి డి.శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. ఇంకా చెప్పాలంటే బంగారు గిన్నెలో విషం పెట్టినట్లవుతోంది మన పరిస్థితంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి నాశనమైతే తిరిగి రాదని మంత్రి హెచ్చరించారు. మనమంతా భూమి యజమానులు కాదని.. కేవలం ట్రస్టీలమేనన్నారు. భవిష్యత్తు తరాలకు క్లీన్ ఎన్వీరాన్ మెంట్ ఇవ్వడం మన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ఢిల్లీలో నివాసాల మధ్యనున్న 168 పరిశ్రమలను.. తరలించాలని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. చైనాలో బ్లూ స్కై విధానం ద్వారా.. భారీ పరిశ్రమలను నగరం అవతలికి తరలించారని వివరించారు. కాలుష్య కారక పరిశ్రమలు ఓఆర్ఆర్ లోపల ఉండకూడదనే హెల్త్‌పాలసీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. పారదర్శకంగా ముందుకెళ్లేలా హెల్త్ పాలసీ అమలు చేస్తామన్నారు. ప్రజలకు స్వచ్ఛ మైన గాలి, నీరు అందించ వద్దా? అంటూ ప్రతిపక్షలను మంత్రి శ్రీధర్‌బాబు సూటిగా ప్రశ్నించారు. 2013లోనే రెడ్ అండ్ ఆరెంజ్ పరిశ్రమలను.. ఓఆర్ఆర్ అవతలికి తరలించాలని జీఓ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజల భవిష్యత్ దృష్ట్యా రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలన్నారు. ప్రజలను కాలుష్యం నుంచి రక్షంచాలనే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. హెల్త్‌పాలసీ బయటకు రాక ముందే విమర్శిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములు అడ్డగోలుగా ఇస్తున్నారని మాట్లాడుతున్నారని.. అయితే కనీస సమాచారం తెలియ కుండా బీఆర్ఎస్, బీజేపీలు విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ హెల్త్‌పాలసీపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామన్నారు. ఈ పాల సీపై కింద 6 నెలల గడువు ఇస్తా మని పేర్కొన్నారు.స్వచ్ఛందంగా ముందుకొస్తేనే భూములు కన్వర్ట్ చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తల భూములు.. ప్రభుత్వానివి అంటూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దశాబ్దాల కిందటే గత ప్రభుత్వాలు వారికి భూములు అమ్మేశాయని గుర్తు చేశారు. మనం భూ యజమానులం కాదని.. ట్రస్టీలం మాత్రమేనని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ల్యాండ్ కన్వర్షన్‌పై బలవంతం ఏమీలేదన్నారు. పారిశ్రా మికవేత్తలకు ఇష్టమైతేనే ల్యాండ్ కన్వర్షన్ చేస్తామని తెలి పారు. గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయం టూ ప్రతిపక్షలపై విరుచుకు పడ్డారు. ఇప్పటికైనా పర్యావరణ విధ్వం సం ఆగాలన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు అపార్ట్‌మెంట్స్ పక్కనే ఉన్నా యని.. పరిశ్రమలు, రెసిడె న్షియల్ ప్రాంతాల మధ్య బఫర్ జోన్లు లేవన్నారు. బఫర్ జోన్లు లేకపోవడం వల్లే.. గతంలో విశాఖ పట్నంలో ఎల్జీ పాలిమర్స్, మధ్యప్రదేశ్ లోని భోపాల్‌లో గ్యాస్ వంటి దుర్ఘటనలు చోటు చేసుకున్నాయని వివరించారు. పారిశ్రామిక రసాయనాల వల్లే భూగర్భ జలాలు విషపూరితం అవుతాయన్నారు.మేల్కోకపోతే హైదరాబాద్ కూడా..ఢిల్లీ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

# కేసీఆర్ చెప్పు ధూళికి సరితూగడు రేవంత్‌రెడ్డి..

**జనగామ :** సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు.రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు.వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు.ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు.ఇక్కడి నిబ




ద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కీర్తించారు.

# గ్రామ సభలను నామమాత్రం చేయకండి

**గ్రామ స్వరాజ్యంలో** అందరూ భాగస్వామ్యం కావాలి. మాటలతో,రాతలతో గ్రామ స్వరాజ్యం సఫలం కాదు.అందుకు పాలకులైన ఎమ్మెల్యేల,ఎంపీల,ఎమ్మెల్సీలు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వాములు కావాలి.ఈ ప్రతిపాదన కొందరికి నవ్వు తెప్పించవచ్చు. ఇదేందయ్యా ప్రతి పక్ష నాయకుడే అసెంబ్లీ చర్చలకు పోకుండా రూ. 57,84,124 ల జీతం తీసుకుంటుండగా ఎమ్మెల్యేలను గ్రామ సభలకు రమ్మంటున్నారని ప్రశ్నలు ఉత్పన్నం కావడం సహజం.కానీ అది నిజం కాదు. ప్రజా ప్రతినిధులు,అధికారులు,ఉద్యోగులు ప్రజల సమస్యలు వినాలి.పరిష్కరించాలి. ఎందుకంటే? భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (బి)73వ, రాజ్యాంగ సవరణ చట్టం 1992 ప్రకారం పంచాయతీ రాజ్ చట్టంను, నిర్దిష్ట నిబంధనలను రూపొందించుకునే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చింది.గ్రామ సభలకు రాజ్యాంగ హోదాను ఇచ్చింది. ప్రజలను/ఓటర్లను ఎట్లాగూ అసెంబ్లీ,పార్లమెంటుకు వచ్చి సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వరు.కనీసం ప్రజలందరూ పాల్గొనే అవకాశం ఉన్న "గ్రామ సభలకు"మీరు కూడా పాల్గొని మా కష్ట, నష్టాలను వినాలని ప్రజలు కోరుకోవడం ప్రజాస్వామిక ఆకాంక్ష అవుతుంది.గ్రామ పంచాయతీకి ఎన్నికైన పాలక మండలి అధికారిక సమయం అయిదు సంవత్సరాలు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం ఆర్థిక సంవత్సరానికి నాలుగు గ్రామ సభల చొప్పున కేవలం 20 గ్రామ సభలు జరిగే అవకాశం ఉంది.ఆర్థిక సంవత్సరం మొదటి నెల ఏప్రిల్,జులై, అక్టోబర్,జనవరి నెలల్లో జరుగుతాయి.ఇంకా గ్రామ ఓటర్లలో 10 శాతం మంది లేదా 50 మంది గ్రామ సభ జరుపాలని కోరినప్పుడు కూడా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించే అవకాశం ఉంది.ఏప్రిల్‌లో నిర్వహించే గ్రామ సభలో గడిచిన సంవత్సరం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,వార్షిక ఆదాయాలు, ఖర్చులు, ప్రస్తుత సంవత్సరం నిర్వహించనున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుంది. జూలైలో నిర్వహించే గ్రామ సభలో ప్రజల అభివృద్ధి సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక,చేపట్టనున్న ప్రజా ఉపయోగ పనుల నిర్వహణకై భౌతిక,ఆర్థిక నివేదికలను సమర్పించడం జరుగుతుంది. అక్టోబర్‌లో నిర్వహించే గ్రామ సభలో చేపట్టిన ప్రజా ఉపయోగ, సంక్షేమ పథకాల భౌతిక,ఆర్థిక ప్రగతి నివేదికలను ప్రకటించడం జరుగుతుంది. జనవరిలో నిర్వహించే గ్రామ సభలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని, కార్యక్రమాల ఫలితాలను, ప్రభావాలను మదింపు చేసుకోవడం జరుగుతుంది.సామాన్యంగా ప్రభుత్వ లబ్ధిదారుల ఎంపికలో,వర్తింప చేయడంలో అధికార పక్షానికి పెద్ద పీట వేస్తున్నారని పలు ఆరోపణలను చూస్తున్నాం.నిజంగా కూడా అంగబలం,రాజకీయ బలం ఉన్న వారే ప్రభుత్వ పథకాలను పొందుతున్నారు. అర్హులైన లబ్ధిదారులు నష్టపోతున్నారు.ఇక గ్రామాలలో రెవిన్యూ సమస్యలు అధికంగా ఉత్పన్నం అవుతున్నాయి. భూవివాదాలు, సరి హద్దు గెట్టు సమస్యలు, రహదారి,వ్యవసాయ బావుల తవ్వకాలు,చిన్న నీటి వనరులైన చెరువు, కుంటల పరిరక్షణ,భూసర్వే,భూసార పరీక్షలు,విత్తనాలు,సేంద్రీయ,పచ్చిరొట్ట విత్తనాలు,రసాయనిక ఎరువులు,సహకార సంఘాల రుణాలు, పాడి పరిశ్రమ పశువుల పెంపకం,వ్యవసాయ పంటల తూకంలో తరుగు మోసాలు,వ్యవసాయ భూములకు రహదారుల అసౌకర్యం, మిషన్ భగీరథ నీటి సరఫరాలో లోపాలు,కోతుల బెడదతో ఆరుతడి పంటల సాగు కుంటు పడటం,నీటి ప్రాజెక్టు కాలువలలో పిచ్చి జంగల్ వలన చివరి ఆయకట్టు పంట పొలాలకు నీటి కొరత ఇలా అనేక సమస్యలతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ స్వరాజ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పాత్ర కీలకమైనది.అందులో జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,అదనపు కలెక్టర్, రెవిన్యూ అధికారి, విద్యాధికారి, వ్యవసాయ అధికారి, గ్రామీణాభివృద్ధి అధికారి, పంచాయతీ అధికారి,హార్టీ కల్చర్, సెరీ కల్చర్ అధికారి,మార్కెటింగ్ అధికారి,పౌర సరఫరాల అధికారి, వైద్య ఆరోగ్య అధికారి,సహకార అధికారి,గ్రామీణ ఉపాధి కల్పన అధికారి,రూరల్ ఎంప్లాయిమెంట్ అధికారి,అటవీ శాఖ అధికారి,పశుపోషణ అధికారి, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, జిల్లా పంచాయతీ రాజ్,మండల పంచాయతీ రాజ్ అభివృద్ధి అధికారులు,మండల రెవెన్యూ,వ్యవసాయ నీటి పారుదల,వైద్య,విద్య,నీటి పారుదల,సివిల్ ఇంజనీర్ లు, అధికారులు,నాయబ్ తహశీల్దార్ రెవిన్యూ పరిశీలకుడు,సర్వేయర్, మొదలగు ప్రభుత్వ సిబ్బంది గ్రామ సమస్యల పరిష్కారంలో, అభివృద్ధి కార్యక్రమాల సక్రమ నిర్వహణలలో, ప్రభుత్వ పథకాల అమలులో,రైతుల పంటల రక్షణలో,పంటల దిగుబడులలో ఎదురవుతున్న అవరోధాలను నమోదు చేసుకుని పరిష్కరించడానికి అవకాశాలు ఉన్నవి.ఇక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా,మండల పరిషత్ అధ్యక్షులు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోవడానికి,నియోజక వర్గం ప్రజలకు ప్రాతినిధ్యం



వహించడానికి,ప్రభుత్వ పాలనను పర్యవేక్షించడానికి,చట్టాల రూపకల్పనకు,ప్రభుత్వ పథకాలను, చట్టాలను ప్రజలకు అవగాహనను కల్పించడానికి చట్ట సభల ప్రతినిధుల కృషికి గ్రామ సభలు తోడ్పడుతాయి.ఇప్పటికే సామాజిక, రాజకీయ సమీకరణలను పోగు చేసుకోవడానికి,ఆదరాభిమానులను పొందడానికి బారసాల, పెండ్లి,బోనాల జాతర, రంజాన్, క్రిస్మస్,అయ్యప్ప, ఆం జనేయ భక్తుల ప్రదర్శన మొదలగు ధార్మిక, ఆధ్యాత్మిక శుభ కార్యాలకు, విచారకరమైన అంత్యక్రియలకు, సంతాపాలకు హాజరై మంచి తనాన్ని చాటుకుంటున్నారు.అలాగే గ్రామ సభలకు కూడా ప్రభుత్వ యంత్రాంగం,చట్ట సభల ప్రతి నిధులు పాల్గొనాలి.దానితో ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో గ్రామ సభలు విజయవంతంగా జరుగుతాయి.గ్రామ స్వరాజ్య స్వప్నం సాకారమవుతుంది. 2026 జనవరి 2న దుద్దెనపల్లి గ్రామ పంచాయతీ సభ సర్పంచ్ ఉడిగె విజయ అధ్యక్షతన జరిగింది.నూతనంగా ఎన్నికైన పాలక మండలి,గ్రామ ప్రజలు పాల్గొన్న గ్రామ సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ,ప్రజా సమస్యలపై చర్చ జరిగింది.గ్రామ కార్యదర్శి రావుల శ్రీనివాస్ వెల్లడించిన నివేదికలో "గ్రామ పంచాయతీ నూతన భవనం,గ్రామ మహిళల పొదుపు సంఘాల నూతన భవన నిర్మాణంకై ప్రభుత్వం బడ్జెట్‌ను కేటా యించినట్లుగా తెలిపాడు.వర్క్స్ కమిటీ చైర్మన్‌గా సర్పంచ్,పాలక మండలి నిర్ణయంపై త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టనున్నామని తెలిపాడు.ఇక గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు సమస్యలను ఏకరవు పెట్టారు.పడాల చెరువు మత్తడి నీళ్ల ప్రవాహంతో "గండి పడిన,కోతకు గురైన ముడు వాగుల మొగిలిపాలెం మట్టి రోడ్‌ను పాలక మండలి సందర్శించి,సమస్య తీవ్రతను కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర రోడ్ రవాణా, బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల దృష్టికి తీసుకుపోయి నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు.కోతుల బెడద వలన ఆరు తడి, కూర గాయ పంటలు పూర్తిగా సాగు చేయడం బంద్ చేశామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రేకుల, గూన పెంకుల ఇండ్ల పైకప్పులను పెకిలించడం వలన రిపేర్లతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు నివేదించారు. పంట పొలాల రహదారులపై ప్రయాణించుచున్నప్పుడు దాడి చేస్తున్నందున కోతుల బెడదను నివారించాలని విన్నవించారు.ఊర కుక్కలకు సంక్రమించిన వింత వ్యాధులు గాలి ద్వారా మనుషులకు కూడా సోకే ప్రమాదం ఉన్నందున కుక్కల బెడదను నియంత్రించాలని కోరారు.మిషన్ భగీరథ నీళ్లను ప్రజలు తాగునీరుగా క్యాన్‌లలో తెచ్చుకోవడానికి ట్యాప్‌లను ఏర్పాటు చేయాలని కోరారు.రిపేర్‌లో ఉన్న చేతి బోర్ పంపులను వినియోగంలోకి తేవాలని తెలిపారు. గ్రామంలో నిర్మించిన బిటి/సిమెంటు రోడ్ల నిర్మాణాల చివరన ర్యాంప్ లను నిర్మించి వాహనాల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని తెలిపారు.గ్రామ సభలో ప్రజలు నివేదించిన సమస్యలు గ్రామ పంచాయతీ పరిధిలో పరిష్కారం అయ్యే అవకాశాలుఉంటున్నవి.. కానీ మండల,జిల్లా, రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాల పరిధిలో పరిష్కరించే ప్రజా సమస్యలకు గ్రామ సభలు జవాబుదారీ వహించడం లేదు.అందు గురించి అన్ని విభాగాల ప్రభుత్వ నిర్వహణ అధికారులు ,ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు కూడా "గ్రామ సభలలో పాల్గొని సమన్వయ కార్యాచరణతో సమస్యలను పరిష్కరించితే గ్రామ స్వరాజ్యం లక్ష్యం సాకారమవుతుందని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామ సభలో ప్రజలు నివే దించిన సమస్యలు గ్రామ పంచా యతీ పరిధిలో పరిష్కారం అయ్యే అవకాశాలు ఉంటున్నవి.. కానీ మండల,జిల్లా, రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాల పరిధిలో పరిష్కరించే ప్రజా సమ స్యలకు గ్రామ సభలు జవాబుదారీ వహించడం లేదు.అందు గురించి అన్ని విభాగాల ప్రభుత్వ నిర్వహణ అధికారులు ,ఎమ్మెల్యే, ఎంపీ, ఎ మ్మెల్సీలు కూడా "గ్రామ సభలలో పాల్గొని సమన్వయ కార్యాచరణతో సమస్యలను పరిష్కరించితే గ్రామ స్వరాజ్యం లక్ష్యం సాకారమవుతుంది**



మేరుగు రాజయ్య
సెల్ : 9441440791